నర్సంపేటలోని మహేశ్వరం శివారులో, చెన్నారావుపేటలో, నల్లబెల్లిలో, ఖానాపురంలో ప్లకార్డులు చూపుతూ ధర్నా, రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

పర్వతగిరిలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

రాయపర్తిలో రహదారిపై బైఠాయించిన పార్టీ కార్యకర్తలు

నర్సంపేటలోని అమరవీరుల స్తూపం వద్ద ధర్నా చేస్తున్న శ్రేణులు

కాంగ్రెస్ మోసంపై వెల్లువెత్తిన నిరసనలు

- రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు
- రైతులను వంచించిన ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే అర్హత లేదు
- వెంటనే రైతుబంధు సాయాన్ని పెంచాలని డిమాండ్

నర్సంపేట/చెన్నారావుపేట/నల్లబెల్లి/ఖానాపురం/దుగ్గొండి/రాయపర్తి/పర్వతగిరి, జనవరి6: నర్సంపేటలోని అమరవీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెళ్లి వెంకటనారాయణగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ధర్నా చేయడంతో వాహ నాలు భారీగా నిలిచిపోయాయి. కార్యక్రమంలో బీఆర్ఎస్కేవీ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజ్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, రాయిడి దుశ్యంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, పంబి చంద్రమౌళి, నాయకులు నాగిశెట్టి ప్రసాద్, బండి రమేశ్, దేవోజు సదానందం, పైస ప్రవీణ్, పెండ్యాల యాద గిరి, సతీశ్, పెండెం వెంకటేశ్వర్లు, దేవోజు హేమంత్, రా మసహా యం సుధాకర్‌రెడ్డి, పుల్లూరి స్వామి, గడ్డం శ్రీనివాస్, సంపంగి సాలయ్య, వేనుముద్దల దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. మ హేశ్వరం గ్రామ శివారు నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారిపై బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ ఆధ్వ ర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండ ల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జీలు మోతె పద్మనాభ రెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, మచ్చిక నర్సయ్య గౌడ్, మోతె జయపాల్‌రెడ్డి, మోటూరి రవి, తాళ్లపెల్లి రాంప్రసాద్, కందుల రాజిరెడ్డి, కడారి కుమారస్వామి, కట్ల సుదర్శన్‌రెడ్డి, భూక్యా వీరన్న, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కొడారి రవన్న, నాయకులు అల్లి రవి, పత్రి కుమారస్వామి, చుండు ప్రశాంత్, తుత్తూరు రమేశ్, మచ్చిక రాజు, ముస్కుల దేవేందర్ రెడ్డి, అన్న రాజమల్లు, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, వల్లాల కర్ణాకర్, భూక్య వీరునాయక్, బీరం మాధవరెడ్డి, మహేందర్, మునేందర్, సుధా కర్ లాల్, భిక్షపతి తదితరులున్నారు.

కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. ప్లకార్డులు చేతబూని రాష్ట్రప్రభుత్వ మొండివైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతు భరోసా కింద రూ.15 వేలిస్తామని చెప్పి ఇప్పుడు రూ.12వేలకు తగ్గించి రైతులను మోసం చేసిన హస్తం పార్టీకి అధికారంలో కొనసాగే అర్హత లేదన్నారు. వెంటనే రైతుబంధు సాయాన్ని పెంచాలని డిమాండ్ చేశారు.

చెన్నారావుపేటలో.. బీఆర్ఎస్ మండల నాయకుడు కందికృష్ణచైతన్యరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించాయి. జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు రఫీ, మాజీ సర్పంచ్‌లు కుండె మల్లయ్య, అనుముల కుమారస్వామి, పీఏసీఎస్ చైర్మన్ మురహరి రవి, శ్రీను, నరేందర్, సాంబయ్య, గణేశ్, రమేశ్, మురళీనాయక్, సుదర్శన్‌గౌడ్, బాలాజీ పాల్గొన్నారు.

నల్లబెల్లిలో.. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో మండలంలోని 365 జాతీయ రహదారిపై మహా ధర్నా నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, కోటిలింగాచారి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పాలెపు రాజే శ్వర్‌రావు, నాయకులు గందె శ్రీనివాస్‌గుప్తా, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు రాజారాం, మోహన్‌రెడ్డి, శివాజీ, మోహన్‌రావు పాల్గొన్నారు.

ఖానాపురంలో.. మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టాయి. మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకట నర్సయ్య, మౌలానా, బూస అశోక్, బందారపు శ్రీను, కోరె సుధాకర్, అల్లా వుద్దీన్, అశోక్, భూక్యా వెంకన్న, పసునూరి నర్సయ్య, రాజు, బొప్పిడి పూర్ణచందర్, గుగులోత్ బాలు పాల్గొన్నారు.

దుగ్గొండిలో.. మండలంలోని గిర్నిబావి సెంటర్ ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి, డివిజన్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, మాజీ ఎంపీపీ కాట్ల కోమల, పార్టీ మండల అధ్యక్షుడు సుకినే రాజేశ్వర్‌రావు, క్లస్టర్ ఇన్‌చార్జి కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, మేరుగు రాంబాబు, శంకేషి కమలాకర్, మాజీ ఎంపీటీసీలు పిండి కుమారస్వామి, సింగతి రాజన్న, కొల్లూరి మోహన్‌రావు, నాగరబోయిన మమత, భూంపెల్లి రజనీకర్‌రెడ్డి, గుడిపెల్లి జైపాల్‌రెడ్డి, రంగారావు, తుమ్మలపెల్లి మహేందర్, తోటకురి రాజు, చల్ల సంజీవరెడ్డి, గొర్రె శ్రీనివాస్, అనుముల రాజు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తిలో.. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన నిర్వహించాయి. పార్టీ జిల్లా నాయకుడు బిల్ల సుధీర్‌రెడ్డి, మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, ఆకుల సురేందర్‌రావు, ఎండీ నయీం, పూస మధు, గారె నర్సయ్య, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, లేతాకుల రంగారెడ్డి, బిల్ల వెంకట్‌రెడ్డి, చిట్యాల వెంకటేశ్వర్లు, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్‌యాదవ్, కోదాటి దయాకర్‌రావు, భూక్యా భద్రూనాయక్, పరుపాటి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పర్వతగిరిలో.. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించాయి. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎర్ర బెల్లి రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌కుమార్‌గౌడ్, నాయకులు చింతపట్ల సోమేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, పంతులు, ఏర్పుల శ్రీనివాస్, మాధవరావు, శ్రీనివాస్ గౌడ్, వెంకటరాజు, శ్యామ్, జడల కృష్ణ, వీరన్న, వెంకట్, ఐలయ్య, భద్రు, భాస్కర్, విజయ్, రాజు, కిష్టయ్య, నరేశ్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన శ్రీమతి మార్కల సుమ, తండ్రి లెంకల రాంరెడ్డి, భర్త మార్కల శ్రీనివాస్ రెడ్డి, ఈ దిగువ చూపబడిన షెడ్యూలు ధాఖలు గల ఆస్తికి సంబంధించిన లింకు దస్తావేజు అనగా రిజిస్టర్ రాటిఫికేషన్ దస్తావేజు నం. 1254/2016, తేది: 12-02-2016 అమ్మినవారు మార్కల రంగనాయకమ్మ కొన్నవారు లెంకల రాంరెడ్డి, ఇట్టి దస్తావేజులు పోయినవని తెలిపినారు. కావున ఇట్టి లావాదేవీలపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలోగా ఈ దిగువ అడ్రస్‌కు తగిన ఆధారాలతో తెలియజేయగలరు. లేని యెడల ఎటువంటి అభ్యంతరములు లేవని విశ్వసించబడును.

షెడ్యూలు ఆస్తి: హన్మకొండ జిల్లా, హన్మకొండ మండలం, సుబేదారి, పోస్టల్ కాలనీలోని ఇల్లు ఇంటి నం. 1-9-837/A, దీని యొక్క విస్తీర్ణం 118.67 చదరపు గజములు, దీని యొక్క ప్లాటు నం.14 (పార్టు), దీని యొక్క సర్వే నం. 478, 479, 481, 485 & 496 (Old) ఇందులకు **హద్దులు. తూర్పు:** ఇతరుల ప్లాటు, **పడమర:** 30 ఫీట్ల రోడ్డు, **ఉత్తరం:** ఇంటి నం. 1-9-837 యొక్క ఇల్లు పి. నితిన్, **దక్షిణం:** 40 ఫీట్ల రోడ్డు.

సం/- బి.బి. ప్రసాద్, అడ్వకేట్
1-7-840/206, లహరి భారతీ అపార్ట్‌మెంట్స్ హంటర్ రోడ్డు, వరంగల్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా
హన్మకొండ.సెల్: 9849558583

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు అగు బైరోజు శివాణి, తండ్రి: వెంకటేశ్వర్లు, వయస్సు: 27 సం.లు, వృత్తి: ప్రవేట్ ఉద్యోగి, R/o: ఇంటి నెం. 2-9-150/ఎ, వికాస్‌నగర్, హనుమకొండ గారు, శ్రీమతి ఆడెపు అనిత, భర్త: గణేష్, వయస్సు: 38 సం.లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 2-9-889, ఎన్.జి.ఓస్.కాలనీ, హనుమకొండ సిటి/జిల్లా, గారి నుండి హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం, ఉనికిచెర్లరెవెన్యూ గ్రామంలోని ఖాళీ నివాస స్థలము, ప్లాట్ నెం.5 (పార్టు), సర్వే నెం.142/ఆ1 విస్తీర్ణం: 200 చ.గజాలు (లేదా) 167.22 చ.మీటర్ల స్థలమును కొనుగోలు చేసుకొని బయనాగా కొంత మొత్తము రూపాయలు చెల్లించడమైనది. ఈ ఆస్తిపై ఎవరికైనా ఏలాంటి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్నచో ఈ రోజు నుండి (7)రోజులలోపు ఈ క్రింద తెల్పిన చిరునామకు వ్రాతపూర్వకంగా తగు ఋజువు పత్రాలతో తెలియజేయగలరు. లేనిపక్షంలో నా క్లయింటు స్థలముపై ఏలాంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు లేవని భావించి రిజిస్ట్రేషన్ చేసుకొనగలరు. కావున గడువు తరువాత వచ్చు అభ్యంతరాలను ఆక్షేపణలు పరిగణలోకి తీసుకొనబడవని తెలియజేయడమైనది.

షెడ్యూలు ఆస్తి : హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం, ఉనికిచెర్లరెవెన్యూ గ్రామంలోని ఖాళీ నివాస -ము, ప్లాట్ నెం.5 (పార్టు), సర్వే నెం.142/ఆ1) విస్తీర్ణం: 200 చ.గజాలు (లేదా) 187.22 చ. మీటర్ల స్థలముకు ఈ క్రింది హద్దులు కలవు. తూర్పు: 8 30 ఫీట్ల రోడ్డు, పడమర : ఆలురి ప్రగతి గారి వ్యవసాయ భూమి, ఉత్తరము : ప్లాట్ నెం.5 (పార్టు), దక్షిణము : యం. సమ్మయ్య గారి ప్లాట్ నెం.6.
(ఇట్టి ప్రకటన నా క్లయింట్ల కోరిక మేరకు ఇవ్వడమైనది)

సం/- జి.గణేష్ అడ్వకేట్,
ఇంటి నెం.1-7-1720/1, శ్రీనివాస నగర్, బాలసముద్రం, హనుమకొండ. సెల్: 9849143877.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED TELECALLERS

jobs Apply Now!

★ URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVES JOB LOCATION: HANAMKONDA, CONTACT: +91 9398286149.

NTW-7708

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులు

మంత్రుల ఇళ్లను ముట్టడిస్తాం

- వరంగల్ కలెక్టరేట్ ఎదుట సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల ధర్నా

ఖిలావరంగల్, జనవరి6: సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల రేట్ల ఒప్పంద జీవోను అమలు చేసి పెంచిన రేట్లతోపాటు బకాయిలను విడుదల చేయకుంటే అసెంబ్లీతోపాటు మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంపల్లి మునీశ్వరుడు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేశ్ అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులు సోమవారం వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం డీఆర్వో విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతేడాది అక్టోబర్ 4న సివిల్ సప్లయ్ యూనియన్, అధికారుల మధ్య జరిగిన ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేయాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు, సహాయ కార్యదర్శి మియాపురం గోవర్ధనాచారి పాల్గొన్నారు.

సమ్మెకు సంఘీభావం

నర్సంపేట: నర్సంపేట పట్టణంలో హమాలీ కార్మికులు చేస్తున్న సమ్మెకు రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గన్నారపు రమేశ్, ఏఐటీసీ రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ సోమవారం సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ హమాలీ కార్మిక సంఘం అధ్యక్షుడు కొత్తగట్టు నర్సింగం తదితరులున్నారు.

తక్షణమే సమ్మెను విరమింపజేయాలి

పోచమ్మమైదాన్: సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇకనైనా నా ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

రంగాయచెర్వు ఆయకట్టుకు గోదావరి జలాల విడుదల

నల్లబెల్లి, జనవరి6: మండలంలోని గోవిందాపూర్ పరిధిలో ఉన్న రంగాయచెర్వు ఆయకట్టుకు సాగు నీరందించేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు సోమవారం గోదావరి జలాలను విడుదల చేశారు. ఆయకట్టు రైతుల కోరిక మేరకు ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుదర్శన్ తూము గేట్లు తెరిచి ఆయకట్టుకు సాగు నీటిని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలానికి పెద్ద దిక్కుగా ఉన్న రంగాయచెర్వు ఆయకట్టు మొత్తం 1600 ఎకరాలు కాగా రబీలో 800 ఎకరాలకు తైబందీ ఖరారు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈ రవితో పాటు సి బ్బంది, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

వర్ధన్నపేట, జనవరి 6: వాహనదారులు విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వర్ధన్నపేట ఎస్ఐ రాజు సూచించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా వర్ధన్నపేట పట్టణంలో వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించి పలువురు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు అందజేశారు. పోలీసులు, పట్టణ ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు.

9న జాబ్ మేళా

పోచమ్మమైదాన్, జనవరి 6: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఈ నెల 9న జాబ్ మేలా నిర్వహిస్తున్నట్లు వరంగల్ ఎంప్లాయ్ మెంట్ ఆఫీసర్ ఉమారాణి ఒక ప్రకటనలో తెలిపారు. జొమాటో కంపెనీలో డెలివరీ బాయ్స్ ఉద్యోగాలకు పదోతరగతి లేదా ఇంటర్మీడియట్ పూర్తి చేసి, 18-40 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్‌లో పనిచేయాల్సి ఉంటుందని, వీరికి నెలకు రూ.18,000-రూ.25,000ల వరకు చెల్లిస్తారని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు విద్యార్హత సరిఫికెట్ల జిరాక్స్ కాపీలతో గురువారం ఉదయం 10.30 గంటలకు వరంగల్ ములుగు రోడ్డులోని ప్రభుత్వ బాలుర ఐటీఐ ఆవరణలోని జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంలో జరిగే జాబ్ మేళాలో హాజరు కావాలని వివరించారు. ఇతర వివరాలకు 7093168464 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

అవార్డు అందుకుంటున్న మైనొద్దీన్

మైనొద్దీన్‌కు జాతీయ అబ్దుల్ కలాం అవార్డు

సంగెం, జనవరి6 : మండలంలోని పల్లార్‌గూడ గ్రామానికి చెందిన ఎండీ మైనొద్దీన్ సోమవారం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 8వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్‌లో అకాడమీ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మైనొద్దీన్‌ను గ్రామస్తులు అభినందించారు.

తాగి పట్టుబడిన వ్యక్తికి జైలు

నెక్కొండ, జనవరి6: నెక్కొండలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వ్యక్తికి నర్సంపేట కోర్టు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ లక్ష్మీనారాయణ మూడు రోజుల సాధారణ జైలుశిక్షతో పాటు రూ.వేయి జరిమానా విధించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. డిసెంబర్ 31న భట్టు సంపత్ మద్యం సేవించి పట్టుబడగా కేసు నమోదు చేశామని, నర్సంపేట కోర్టులో సోమవారం హాజరుపరుచగా మెజిస్ట్రేట్ శిక్ష ఖరారు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గాయపడిన గీత కార్మికుడికి పరామర్శ

పర్వతగిరి, జనవరి6: మండలంలోని సోమారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు నాళ్లం యాకాంబ్రం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి పడి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టు నరేశ్‌గౌడ్ సోమవారం పరామర్శించారు. గౌడ సంఘం నాయకులు నాగపూరి వెంకటేశ్, రాజేశ్‌గౌడ్, రమేశ్‌గౌడ్ ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఖానాపురం, జనవరి6: మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన గోపతి కట్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో సోమవారం అతడి చిన్న కుమారుడు ఐలయ్య టెన్త్ క్లాస్ (1991-92 బ్యాచ్) మిత్రులు పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో వెంకట్ నారాయణ, చారి, నర్సింహాచారి, వెంకన్న, సుధాకర్ పాల్గొన్నారు.

ట్రాక్టర్, బైక్ ఢీ.. ఒకరికి తీవ్ర గాయాలు

సంగెం, జనవరి6: మొరం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టడంతో తీవ్ర గాయలైన ఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, బాదితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన గొడుగు రమేశ్ బైక్‌పై తిమ్మాపురం నుంచి కొత్తగూడెం వస్తుండగా మార్గమధ్యంలో గాంధీనగర్‌లో మొరం మట్టి లోడుతో వస్తున్న ట్రాక్టర్ వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో రోడ్డుపై కిందపడగా తలకు బలమైన గాయాలయ్యాయి. ట్రాక్టర్ డ్రైవర్ ఆపకుండా వెళ్లాడు. గాంధీనగర్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గొడుగు రమేశ్ కుమారుడు శివరాజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

శ్రీధరాచార్యులకు ఎక్సలెన్సీ అవార్డు ప్రదానం

పోచమ్మమైదాన్, జనవరి 6: వరంగల్ ఎల్‌బీనగర్‌లోని ప్రభుత్వ మాసూం అలీ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు, గాయకుడు, వ్యాఖ్యాత రయ్యాల శ్రీధరాచార్యులకు నేషనల్ ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేశారు. సాంస్కృతిక, విద్యా, సామాజిక రంగాల్లో అందించిన సేవలను గుర్తించిన హోమ్ స్వచ్ఛంద సేవా సమితి, సింధు ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గుర్తించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి జరిగిన సావిత్రీబాయి పూలే జయంతి వేడుకల్లో అందజేశారు. ఈ సందర్భంగా పలువురు శ్రీధరాచార్యులకు అభినందనలు తెలిపారు.

శ్రీధరాచార్యులను అవార్డును ప్రదానం చేస్తూ సత్కరిస్తున్న నిర్వాహకులు

18 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివతే

నర్సంపేట, జనవరి6: ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన 18 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని కమలాపురానికి చెందిన అనుముల రాము రేషన్ బియ్యాన్ని అక్రమంగా తక్కువ ధరకు కొని ఎక్కువకు విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు నర్సంపేట ఎస్సైలు గూడ అరుణ్‌కుమార్, రవికుమార్ సిబ్బందితో కలిసి సోమవారం ఆ ఇంటిపై దాడి చేశారు. అక్రమంగా నిల్వ చేసిన రూ.45వేల విలువ గల 18క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు రాముపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సైలు తెలిపారు.

చైనా మాంజా స్వాధీనం

ఖిలావరంగల్, జనవరి 6: శివనగర్‌లో కలివల రాజేశ్ తన ఇంటిలో అక్రమంగా ప్రభుత్వ నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు వరంగల్ ఏసీపీ నందిరాంతో పాటు ఎస్సై సురేశ్ తనిఖీ చేశారు. రూ.50 వేలు విలువైన చైనా మాంజాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

శ్రీనివాస్‌నాయక్‌కు సన్మానం

నెక్కొండ, జనవరి6: మండలంలోని నక్కలగుట్ట తండాకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు శ్రీనివాస్ నాయక్‌ను హనుమకొండలోని బంజారభవన్‌లో బంజారా నాయకులు సన్మానించారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో మహబూబాబాద్‌లో వాటర్‌ట్యాంకుపైకి ఎక్కి పెట్రోల్ పోసుకొని ప్రాణత్యాగానికి సిద్ధపడిన నికార్సైన ఉద్యమకారుడని అభినందించారు.

అంతర్గత రహదారుల నిర్మాణాలకు ప్రాధాన్యత

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట, జనవరి 6: ప్రజల అవసరాలను గుర్తించి అంతర్గత రహదారుల నిర్మాణం కోసం ప్రత్యేక ప్రాధాన్యతమిస్తున్నామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మండలంలోని ఇల్లంద నుంచి చంద్రుతండా, జగన్‌తండా గ్రామాల మీదుగా పర్వ తగిరి మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు ఆధునీకరణ కోసం రూ.4.5 కోట్ల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

ఉమ్మడి వరంగల్ అభివృద్ధికి కృషి: మంత్రి పొంగులేటి

సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హనుమకొండ, జనవరి 6 : ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి పొంగులేటి శ్రీని వాస్‌రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభా కర్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, యశస్వినీరెడ్డి, గండ్ర సత్యనారాయణ, దొంతి మాధవరెడ్డి, కేఆర్ నాగరాజు, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌత మ్, హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారద, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి, బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేతో కలిసి హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో ఇంది రమ్మ ఇళ్ల సర్వే పురోగతి, భద్రకాళీ చెరువు పూడికతీత, అభివృద్ధి తదితర అంశాలపై మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వ హించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వరంగల్ నగ ర అభివృ ద్ధికి సీఎం ప్రణాళికలు రూపొందించారన్నారు. 2041 మాస్టర్ ప్లాన్ అమలు చేశామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొ ప్పున ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ, నాలుగేళ్లలో 80లక్షల ఇళ్ల నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం ము